విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 21, డిసెంబర్ 2023

రాష్ట్రాభివృద్ధి చెందాలంటే టీడీపీ అధికారంలోకి రావాలి

విశాలాంధ్ర -బనగానపల్లె : రాష్ట్రాభివృద్ధి చెందాలంటే కేవలం తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టినప్పుడే సాధ్యమవుతుందని బీసీ ఇందిరమ్మ పేర్కొన్నారు.బుధవారం స్థానిక రంగరాజుపేట, పఠాన్‌వీధిలో బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ నిర్వహించారు. పార్టీ మినీ మేనిఫెస్టో సూపర్ సిక్సర్ గురించి ఇంటింటికి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. 2024 ఎన్నికల్లో బనగానపల్లె నియోజకవర్గంలో బీసీ జనార్దన్‌రెడ్డిని, రాష్ట్రంలో టీడీపీని గెలిపించుకుందామని కోరారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా వాణిజ్య విభాగ చైర్మన్ టంగుటూరి సీనయ్య, పట్టణ అధ్యక్షుడు ఖాసింబాబు, కోశాధికారి ఖాదర్,భాస్కర్, ఇస్మాయిల్ ఖాన్, బొబ్బల మహేశ్వర్ రెడ్డి, నాగేంద్ర రెడ్డి, విజయ నాగేశ్వరరెడ్డి, కొణిదల పుల్లారెడ్డి, పిఏ మురళీ మోహన్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

26న సీపీఐ వ్యవస్థాపక దినోత్సవాన్ని జయప్రదం చేయండి

సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు

విశాలాంధ్ర-నంద్యాల: భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 99వ వ్యవస్థాపకదినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు పిలుపునిచ్చారు. సీపీఐ1925 సంవత్సరం డిసెంబర్ 26న కాన్పూర్ మహానగరంలో ఆవిర్భవించిందని, నాడు భారతదేశాన్ని పరిపాలిస్తున్న బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా దేశానికి స్వాతంత్రం కావాలని జరిగిన స్వాతంత్ర సం గ్రామంలో ముందు వరుసలో ముందుండి పాల్గొన్నదని, స్వాతంత్రం కోసం నాటి జాతీయ నాయకులు ఏళ్ల తరబడి కాన్పూర్, మీరట్ కుట్ర కేసులో ఇరుక్కుని జైల్లో నిర్బంధించబడ్డారని, స్వాతంత్రం కోసం అనేకమంది ప్రాణాలు సైతం త్యాగం చేశారని, దేశానికి సంపూర్ణ స్వరాజ్యం కావాలని మొదట తీర్మానం చేసిన పార్టీ సీపీఐ అని, 98 ఏళ్ల సుదీర్ఘ చరిత్రలో అనేక పోరాటాలు, త్యాగాలు చేసి అనేక విజయాలను సాధించిన చరిత్ర సిపిఐకు ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా నగర, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వాడవాడల పండుగ వాతావరణంలో సిపిఐ 99 వార్షికోత్సవాల సందర్భంగా సభలు, ర్యాలీలు, పతాక ఆవిష్కరణలు ఘనంగా జరపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

పరిజ్ఞానంలేని సీఎం జగన్‌రెడ్డి

పీసీసీ మెంబర్ చెరుకు అశోకరత్నం

విశాలాంధ్ర. నందికొట్కూరు: రాష్ట్రాన్ని పరిపాలించే వైయస్ జగన్మోహన్ రెడ్డికి పూర్తిగా పరిజ్ఞానం లేదని కాంగ్రెస్ పార్టీ పీసీసీ మెంబర్ చెరుకు అశోకరత్నం అన్నారు. నందికొట్కూరులో వారం రోజులుగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఉద్యోగ భద్రత, జీతాల పెంపుదలపై సమ్మె కొనసాగడం జరుగుతుంది. బుధవారం వీరి సమ్మెకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ పీసీసీ మెంబర్ అశోకరత్న హాజరై మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వంలో అంగన్వాడీ సెంటర్లకు పిల్లల పౌష్టిక ఆహారాలతో పాటు టీచర్ల జీతభత్యాలు పెంచుతూనే నెలనెల ఇవ్వడం జరుగు తుండేదన్నారు. రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడి సెంటర్లకు పౌష్టికఆహార పదార్థాలు అరకొర పంపిణీ చేస్తూ, అంగన్వాడి టీచర్లతో ప్రతి దినం వివిధ రకాల పను లను ఈ ప్రభుత్వం చేయించుకుంటుందన్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి టీచర్లకు ఉద్యోగ భద్రత కల్పించి వారికి తగిన వేతనం ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో వాళ్ళ ఆగ్రహానికి వైసీపీ ప్రభుత్వం గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు.

సమాజాన్ని ప్రభావితం చేసేవి ఆధ్యాత్మిక ఆలోచనలే

విశాలాంధ్ర-పాణ్యం : ఆధ్యాత్మిక ఆలోచనలు సమాజాన్ని ప్రభావితం చేస్తాయని ఇస్కాన్ ప్రతినిధి వ్రజాపతి మహారాజ్ అన్నారు. శాంతిరాం ఫార్మసీకళాశాలలోబుధవారం ఆధ్యాత్మిక, భౌతిక శాస్త్రంపై ఇస్కాన్ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇస్కాన్ ప్రతినిధులు వ్రజపతి మహారాజ్, వ్రజెంద్ర మహారాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక ఆధ్యాత్మిక సాంప్రదాయాలు వ్యక్తులు వారి అంతర్గత సామర్థ్యాన్ని పొందేందుకు మంచి ఉద్దేశంతో కూడిన ఆలోచన ద్వారా వారి కోరికలను వ్యక్త పరచడానికి ప్రోత్సహిస్తాయని తెలిపారు.ఓవ్యక్తి యొక్క సామాజిక, ఆధ్యాత్మిక ఆలోచనలు సమాజాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో తెలిపారు. విద్యార్థులకు అంతర్దృష్టిని గురించి వివరిస్తూ పరధ్యానం సులభంగా జీవితాలను నాశనం చేస్తుందని తెలిపారు.

కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మధుసూదనశెట్టి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితుడికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర -ఆత్మకూరు టౌన్ : పట్టణంలో గోపాలమిత్ర మునయ్యకు రెండు కిడ్నీలు పాడైపోయి చికిత్స పొందుతున్న విషయం నాయకులు ద్వారా తెలుసుకున్న నియోజకవర్గ నాయకులు శిల్పా కార్తీక్‌రెడ్డి వారి స్వగృహం వెళ్లి పరామర్శించి వైద్యం కొరకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

23న సంతాప సభ

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: కామ్రేడ్ శ్రీనివాసులు సంతాపసభను ఈనెల 23న పట్టణం లోని జగద్గురుమఠంలో నిర్వహిస్తున్నట్లు తాలూకా సీపీ ఐ నాయకులు ప్రతాప్ తెలిపారు.బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ శ్రీనివాసులు సంతాపసభకు సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు,ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, రఘురాం మూర్తి, సుంకయ్య, రమేష్‌బాబు, సీపీఐ నాయకులు, ప్రజలు,నాయకులు కార్మికులు, హాజ రు కానున్నట్లు ఆయన తెలిపారు.

అంతర్రాష్ట్ర ఇరానీ గాంగ్..గొలుసు దొంగ అరెస్ట్

28.8 తులాల బంగారు ఆభరణాలతో సహా..

ద్విచక్రవాహనం స్వాధీనం - ఎస్పీ రఘువీర్ రెడ్డి

విశాలాంధ్ర -నంద్యాల: అంతర్రాష్ట్ర ఇరానీ గాంగ్ గొలుసు దొంగ (చైన్ స్నాచర్)ను అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 28.8 తులాల బంగారు ఆభరణాలతో పాటు ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ రఘువీర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ నంద్యాల టౌన్ ప్రథమనంది గుడి వెనుక మహారాష్ట్ర జలగావ్ జిల్లా బుషావల్ టౌన్‌కు చెందిన అర్బాజ్ అలీ ఇరానిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 28.8 తులాల బంగారు ఆభరణాలు, బైక్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరు ఒంటరి మహిళలు, చీకటిసమయాల్లో నడక సాగించేవారి నుండి, వీధులలో ఒంటరిగా పని చేసుకొనే మహిళల వద్దకు వెళ్ళి చిరునామ అడిగినట్లు వారితో మాట్లాడి వారి మెడలోని బంగారు గొలుసులు గుంజుకొని మోటార్ సైకిల్ పై పారిపోతారని, నేరానికి వెళ్లేటప్పుడు మోటార్ సైకిల్ యొక్క నెంబర్ ప్లేట్‌లు తీసివేయడం, ముందు బండి నడిపే వ్యక్తి హెల్మెట్ పెట్టుకొని ద్విచక్ర వాహనం నడుపుతూ వెనకాల కూర్చున్న వ్యక్తి ముఖం కనిపించకుండా మాస్క్ పెట్టుకొని గొలుసు దొంగతనం చేస్తుంటారని ఎస్పీ వివరించారు. ఇతనిపై నంద్యాల సబ్ డివిజన్ -5 కేసులు, డోన్ సబ్ డివిజన్ -3, కర్నూలు జిల్లాలో -4, అనంతపురం జిల్లాలో -4 కేసులు, మొత్తం 16 కేసులున్నట్లు ఎస్పీ వివరించారు. నంద్యాల డీఎస్పీ మహేశ్వరరెడ్డి పర్యవేక్షణలో నంద్యాల 3వ పట్టణ సీఐ నరసింహులు, క్రైంపార్టీ సీఐ సాదిక్ అలీ, ఎస్ఐలు బాబు, తాలూకా పిఎస్ రామ మోహన్‌రెడ్డి, జలదుర్గం పిఎస్ విజయ్, సిబ్బంది గౌస్, షాకీర్‌లు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గొలుసు దొంగలపై నిఘా పెట్టడం జరిగిందని, నింది తుడిని అదుపులోకి తీసుకున్న సీఐ, ఎస్ఐలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

ఉరితాళ్లతో ఉరేసుకుంటూ అంగన్వాడీల వినూత్న నిరసన

మద్దతుగా నిలిచిన టీడీపీ, ప్రజల సంఘాల నాయకులు

ఉయ్యాలవాడ: మద్దతు తెలుపుతున్న టీడీపీ నేతలు

కొలిమిగుండ్ల : అంగన్వాడీలు భిక్షాటన చేస్తూ..

రుద్రవరం : గొంతుకు ఉరితాళ్లు బిగించుకొని నిరసన

డోన్ : వంటవార్పు చేపట్టి నిరసన తెలుపుతూ...

చాగలమర్రి: అంగన్వాడీలకు మద్దతుగా దీక్షలో కూర్చొని మద్దతు తెలుపుతున్న యూటీఎఫ్ నేతలు

విశాలాంధ్ర -రుద్రవరం : అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ అంగన్వాడీలు వారం రోజులుగా సమ్మెను మండల కేంద్రంలో నిర్వహించడంవిధితమే.అందులో భాగంగానే బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో అంగన్వాడి కార్యకర్తలు వినూత్న రీతిలో ఉరి వేసుకొని ఆత్మహత్యయత్నాం ద్వారా తమ నిరసన వ్యక్తం చేశారు.సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల వెంట కాలి బాటన నడుచుకుంటూ ప్రభుత్వ మొండివైఖరిపై నినాదాలు చేస్తూ తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం అంగన్వాడీలు మాట్లాడు తూ మాసమస్యలు పరిష్కరించకుంటే ఉరితాళ్లే మాకు శరణ్యమన్నారు.రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి,చాలిచాలని జీతాలతో తాము కాలం వెల్లదీస్తున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మా సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అందుకు స్పందించిన తహసీల్దార్ రవీంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఎవ్వరూ తొందరపాటుగ ఆత్మహత్యా ప్రయత్నాలు వైపు వెళ్లరాదన్నారు. తప్పకుండా మీ సమస్యలను ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు.

చాగలమర్రి : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అంగన్వాడీలు బుధవారం అంగన్వాడి వర్కర్స్‌అండ్ హెల్పర్స్ అసోసి యేషన్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చంద్రకళ, సీఐటీయూ నాయకురాలు నాగమణి,సంజమ్మ, ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద వంట వార్పు కార్యక్రమం ద్వారా వినూత్న నిరసన తెలిపారు. చాగలమర్రిలో అంగన్వాడీల వంటవార్పు చేపట్టి వినూత్న నిరసన చేపట్టారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ మండల నాయకురాలు వహీదా, సుజాత, ఇందుమతి, అంగన్వాడి సహాయకుల నాయకురాలు గుర్రమ్మ, రామ సుబ్బమ్మ హసానమ్మ, సీఐటీయూ నాయకులు పద్మావతి,వసంత,తదితరులు పాల్గొన్నారు. యూటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు డ్యానీ జాన్సన్, జిల్లా కౌన్సెలర్లు మహమ్మద్ గౌస్, శంకర్ తదితరులు మద్దతు ప్రకటించారు.

కొలిమిగుండ్ల : న్యాయమైన తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ బుధవారం అంగన్వాడీలు భిక్షాటన చేశారు. అంగన్వాడీలు చేపట్టిన నిరసన మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నుండి తేరుమిద్దె వరకు ప్రధాన రహదారిలోని హెూటల్లు,దుకాణాలు, టీ కొట్లు వద్దకు వెళ్లి భిక్షాటన చేశారు. నిరసన కార్యక్రమంలో అంగన్వాడీలు నాయకులు పద్మావతి, రేణుక, త్రివేణి, శ్రీదేవి, భాగ్యలక్ష్మి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ: అంగన్వాడీలు చేపట్టిన నిరసన దీక్షకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పేరెడ్డి మోహన్‌రెడ్డి, మారంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, బోరెడ్డి నర్సిరెడ్డిలు బుధవారం మద్దతు పలికారు. రెవెన్యూ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు చేపట్టిన నిరసన దీక్ష 9వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో 29 అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలు, ఆయాలు ఇంజేడు మాజీ సర్పంచ్ జమాల్, తదితరులు పాల్గొన్నారు.

డోన్ : అంగన్వాడీల నిరవధిక సమ్మెలో భాగంగా ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి అబ్బాస్ ఆధ్వర్యంలో వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ ఆర్ సుగుణమ్మ, కో -కన్వీనర్ జులేఖలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీల నిరవధిక సమ్మె చేపట్టినప్పటికీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఎందుకు స్పందించడం లేదని వారు సూటిగా ప్రశ్నించారు. 2024 ఎన్నికల్లో అంగన్వాడీలు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని వారు హెచ్చరించారు. ఏఐటీయూసీ నాయకులు ఎన్ కె రామ మోహన్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ డోన్ కార్యదర్శి ఎస్తేరమ్మ, సెక్టార్ లీడర్స్ అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు: అంగన్వాడీల సమస్యలు సకాలంలో పరిష్కరించకపోతే రాష్ట్రస్థాయిలో ఛలో విజయవాడకు పిలుపునిస్తామని ఆ పరిస్థితి రాష్ట్రప్రభుత్వం తెచ్చుకోవద్దని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్రప్రధాన కార్యదర్శి జె.లలితమ్మ అన్నారు. బుధవారం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ)ఆధ్వర్యంలో నందికొట్కూరులో భిక్షాటన నిరసన కార్యక్రమాన్ని పట్టణ పురవీధుల గుండా నిర్వహించారు.యూనియన్ నాయకులు పుణ్యవతి, కమలమ్మ,సువర్ణ, కాత్యాయనీ నాగేశ్వరామ్మ,సుబ్బమ్మ, వనజ, వెంకటమ్మ, శాంతికుమారి, భాగ్యమ్మ, మద్దతుగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, దినేష్,వినోదు పాల్గ కార్మికులు పాల్గొన్నారు.

ఆత్మకూరు రూరల్ : అంగన్వాడి ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆలిండియా బంజారా సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాంబాలాజీ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడిలు సమ్మెకు ఆయన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఆలిండియా బంజారా సేవా సంఘం నాయకులు నాగస్వామి నాయక్, రమేష్ నాయక్,రాజేష్ నాయక్,దరగానాయక్, కృష్ణనాయక్ పాల్గొన్నారు.

వెలుగోడు : మండల కేంద్రమైన వెలుగోడులోని అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం భిక్షాటన చేపట్టారు. అంగన్వాడి సంఘ నాయకురాళ్లు కుమారి, సుమిత్రమ్మ, భాగ్యలక్ష్మి, రవణమ్మలు పాల్గొన్నారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రామదాసు, సీఐటియు మండల కార్యదర్శి నాగమోహన్ , అంగన్వాడి టీచర్లు అండ్ ఆయాలు పాల్గొన్నారు.

చాగలమర్రి: వంటవార్పు చేపట్టి నిరసన తెలుపుతూ..

చాగలమర్రి: సహపంక్తి భోజనం చేస్తూ నిరసన

నందికొట్కూరు: భిక్షాటన చేస్తున్న అంగన్వాడీలు

ఆత్మకూరు : అంగన్వాడీలకు మద్దతుగా ఆలిండియా బంజార నేతలు

వెలుగోడు: భిక్షాటన చేస్తున్న అంగన్వాడీలు

ఎస్.పెద్దయ్య ఆశయ సాధనకు కృషి చేద్దాం

విశాలాంధ్ర-డోన్: సీపీఐ డోన్ పార్టీ నిర్మాణంలో ఒకరైనా కామ్రేడ్ ఎస్. పెద్దయ్య ఆశయ సాధనకు కృషి చేద్దామని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్ బాబు అన్నారు.డోన్ సీపీఐ నిర్మాణంలో ప్రముఖుడు, భూస్వామ్య పెత్తందారి, కరుడుగట్టిన ఫ్యాక్షనిస్టులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన కామ్రేడ్ ఎస్.పెద్దయ్య 3వవర్ధంతి సందర్భంగా బుధవారం ఎద్దుపెంటలో ఘనంగానివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లాకార్యవర్గ సభ్యులు డోన్ కౌన్సిలర్ పి.సుంకయ్య, సీపీఐ డోన్ మండల కార్యదర్శి పులిశేఖర్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జగనన్న విదేశీ విద్యాదీవెన లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ

విశాలాంధ్ర - నంద్యాల: 2023-24 సంవత్సరానికి జగనన్న విదేశీ విద్యా దీవెన, జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం పథకాల కింద రూ.34.88 లక్షలు లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేశామని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. బుధవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి విదేశాల్లో ఉన్నతవిద్య అభ్యసిస్తున్న అర్హులైన390 మంది విద్యార్థులకు రూ.41.60 కోట్లను సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన 95 మంది, వారిలో తిరిగి మెయిన్స్‌లో ఉత్తీర్ణత సాధించిన 11 మంది అభ్యర్థులకు ప్రోత్సాహకంగా రూ.100.50 లక్షలను మొత్తం రూ. 42.60 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమ చేసే వర్చువల్ కార్యక్రమాన్ని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుండి జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సామూన్, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, ఏపీఎస్డీసీఎల్ డైరెక్టర్ శశికళారెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ చింతామణి, బీసీ సంక్షేమ అధికారి లక్ష్మీదేవి, మైనారిటీ సంక్షేమ అధికారులు విద్యార్థులు, విద్యార్థుల తలిదండ్రులు వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చదవగలిగే ప్రతిభ ఉండి కూడా పేదరికం, ఆర్థిక పరిస్థితుల కారణంగా విదేశాలలో చదువుకోలేని విద్యార్థులకు ప్రభుత్వం బాసటగా నిలుస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులకు చెక్కును అందజేశారు.

నేడు ఎమ్మెల్యే గంగుల రాక

విశాలాంధ్ర - రుద్రవరం : మండల కేంద్రమైన రుద్రవరానికి గురువారం (నేడు) ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి వస్తున్నారని మండల విద్యాధి కారి కోటయ్య తెలిపారు. బుధవారం స్థానిక ఎంఈఓ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 8వ తరగతి అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వము ట్యాబ్ లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణంలో విద్యార్థులకు పంపిణీ చేసేందుకు ఎమ్మెల్యే రావడం జరుగుతుంది ఆయన తెలిపారు.

ఓటర్ల సర్వే సమగ్రంగా నిర్వహించండి

విశాలాంధ్ర- వెలుగోడు : మండలంలో ఓటర్ల సర్వే సమగ్రంగా చేపట్టాలని రిటర్నింగ్ అధికారివెంకటశివ తెలిపారు. మండలంలోని పోలింగ్ స్టేషన్లను డిఎస్పీ శ్రీనివాసరావుతో కలిసిఆయన బుధవారం పరిశీలించారు. వెలుగోడులోని జిల్లా పరిషత్‌హైస్కూల్,అబ్దుల్లాపురం ప్రాథమికోన్నత పాఠశాల, వేల్పనూరు జిల్లా పరిషత్ హైస్కూల్, రేగడగూడూరు జిల్లా పరిషత్ హైస్కూల్, గుంతకందాలలోని ప్రాథమిక పాఠశాల పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు.రేగడగూడూరు గ్రామం పెద్ద గ్రామం 4,500 ఓటర్లు ఉన్నందున, ఒకేచోట హై స్కూల్‌లో ఎక్కువ పోలింగ్ స్టేషన్లు ఉన్నందున సమస్యాత్మక గ్రామంగా గుర్తిస్తున్నట్లు తహసీల్దార్ నారాయణ రెడ్డి తెలిపారు. చనిపోయిన ఓటర్లు ను , డబుల్ ఎంట్రీ ఓటర్లను తొలిగించాలని, కొత్త ఓటర్ల సమగ్ర పరిశీలన చేసి నివేదికలు అందించాలని ఆర్వో అన్నారు. కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, సబ్ ఇన్స్పెక్టర్ వెంకట ప్రసా ద్, వీఆర్వోలు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర -చాగలమర్రి : మండల పరిధిలోని గొడెగనూరు సమీపంలో బుధవారం మోటర్ సైకిల్,కారు ఢీ కొన్నప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.మండలంలోని కొత్తపల్లెకు చెందిన పెద్ద ఈశ్వర్ రెడ్డి,పుల్లారెడ్డిలు ద్విచక్ర వాహనంలో కొత్తపల్లె నుండి ముత్యాలపాడుకు వెళుతుండగా అహోబిళం నుండి పోరుమామిళ్లకు వెలుతున్న కారు మోటర్ సైకిల్‌ను ఢీ కొంది. దీంతో మోటర్‌సైకిల్‌పై వెలుతున్న ఈశ్వరెడ్డి, పుల్లారెడ్డిలు తీవ్రంగా గాయపడ్డారు.గాయపడ్డ వారిని చాగలమర్రిలోని కేరళ వైద్యశాలకు తరలించారు.పెద్ద ఈశ్వరరెడ్డి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం నంద్యాలకు తరలించారు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

జాతీయస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : మండల కేంద్రమైన కోవెలకుంట్ల జ్యోతి విద్యా నికేతన్ విద్యార్థులు ఈనెల24 నుంచి 26 వరకు పంజాబ్ రాష్ట్రంలోని అమృత్సర్ పట్టణంలో 16వ జూనియర్స్ జాతీయ స్థాయి పోటీలు జరగనున్న సూపర్ సెవెన్ క్రికెట్ పోటీలకు జ్యోతి విద్యానికేతన్ విద్యార్థులు ఎంపికయ్యారు. రాష్ట్ర జట్టులో జ్యోతివిద్యానికేతన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు గణేష్ రెడ్డి, మహిధర్‌రెడ్డిలు చోటు సంపాదించారని పాఠశాల ప్రిన్సిపల్ సింధూరి, కరస్పాండెంట్ సవిత్నాథ్‌రెడ్డిలు తెలిపారు.వీరు జాతీయస్థాయిలో పోటీలోను అత్యుత్తమప్రతిభ కనబరిచి సత్తాచాలని వారిని అభినందించారు. ఈసందర్భంలో విద్యార్థుల ఎంపికకు కృషిచేసిన వ్యాయామ ఉపాధ్యాయులు పరమేశ్వర్‌రెడ్డి, పార్వతి, సురేష్, శృతిలకు పాఠశాల తరఫున ప్రత్యేక అభినందనలు తెలిపారు.

పేదలకు దుస్తులు పంపిణీ



విశాలాంధ్ర -చాగలమర్రి : చాగలమర్రి లోని పేద క్రైస్తవులకు ముల్లా చక్రం షబ్బీర్ బుధవారం ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. త్వరలో క్రిస్మస్ పండుగ ఉండడంతో వీరికి దుస్తులను పంపిణీ చేశారు. ప్రతిఏటా క్రిస్మస్ పండుగ సందర్భంగా వారికి ఉచితంగా దుస్తులు ఆయన పంపిణీ చేస్తున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పర్వదినం పవిత్రమైందన్నారు. వారు సంతోషంతో క్రిస్మస్‌ను జరుపుకోవాలని, వారికి ఆయన ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు.

యువగళం ముగింపుకు తరలివెళ్లిన నాయకులు

విశాలాంధ్ర-బేతంచెర్ల: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు కార్యక్రమం విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలపల్లిలో జరుగుతున్న సందర్భంగా బేతంచెర్ల మండలం నుండి టీడీపీ నాయకులు భారీ ఎత్తున బయలుదేరారు. యువగళానికి టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు పోలూరు వెంకటేశ్వరరెడ్డి, బేతంచెర్ల మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య, మండల సమన్వయ కమిటీ చైర్మన్ ఉన్నం చంద్రశేఖర్, పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, ఉన్నం సుధాకర్, కాకర్ల తిరుమలేష్ చౌదరి, జాకీర్ మాజీ ఎంపీటీసీ, జావాజి వెంకటేశ్వర్లు, మాదినేని నారాయణస్వామి, కౌన్సిలర్ రామాంజనేయులు, రాం గోపాల్, ఎమ్మెస్, డోన్ నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బలపాలపల్లి పిక్కిలి అంజి, జీవన్ చౌదరి, దూదేకుల దస్తగిరి, కానాల అంజి, తదితర కార్యకర్తలు పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు.

జగన్‌రెడ్డి అంగన్వాడీలకిచ్చిన హామీలు మరిచారా..!

విశాలాంధ్ర-బనగానపల్లె: జగన్ రెడ్డి నాడు పాదయాత్రలో అంగన్వాడీలకిచ్చిన హామీలు మరిచారా అని బీసీ ఇందిరమ్మ సూటిగా ప్రశ్నించారు. నియోజకవర్గ కేంద్రమైన బనగానపల్లెలో అంగన్వాడీలు చేపట్టిననిరవధిక సమ్మె బుధవారంతో 9వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా అంగన్వాడిలు వినూత్న రీతిలో భిక్షాటన చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి ఇంటికి భిక్షాటనకు వెళ్లిన అంగన్వాడీలకు బీసీ ఇందిరమ్మ సమస్యలు అడిగి తెలుసుకుని వారికి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీలు రోజా రమణి, శోభా,చంద్రకళ, మల్లేశ్వరి, వరలక్ష్మి, రమణమ్మ, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో యువకుడికి డెంగ్యూ!

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల : మండల కేంద్రమైన కొలిమిగుండ్ల లో విష జ్వరాల బారినపడి ప్రజలు సతమతమవుతున్నారు. చాపకింద నీరుల జ్వరాలు వ్యాప్తి చెందుతున్నంతో ఆందోళన చెందుతున్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ చెందిన ఓయువకుడు డెంగ్యూ జ్వర రిన పడినట్లు స్థానికులు తెలిపారు. యువకునికి రెండు రోజుల నుండి జ్వరం వస్తుండడంతో తాడపత్రికి తీసికెళ్లి వైద్య పరీక్షలు చేయించగా డెంగ్యూ జ్వర భారిన పడినట్లు అక్కడ వైద్యులు తెలిపారు. రక్త కణాలు కూడా పూర్తిగా తగ్గిపోవడంతో మంగళవారం రాత్రి ఆ యువకుడ్ని చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు కర్నూలుకు తరలించారు.ప్రస్తుతం యువకుడు ఓప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ కోరుకుంటున్నాడు. కాలనీలలో పారిశుద్ధ్యం పడకేయడంతో పాటు పందుల బెడద విపరీతంగా పెరగడంతోనే విషపు జ్వరాలు వ్యాపిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 21,డిసెంబర్ 2023

సీపీఐ 99వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : సీపీఐ 99 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జిల్లావ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పిలుపునిచ్చారు. 1925 సంవత్సరం డిసెంబర్ 26 వ తేదీ నాడు భారతదేశంలో కాన్పూర్ మహానగరంలో సీపీఐ ఆవిర్భవించిందని, ఆనాడు భారతదేశాన్ని పరిపాలిస్తున్న బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా దేశానికి స్వాతంత్రం కావాలని జరిగిన స్వాతంత్ర సంగ్రామంలో ముందు వరుసలో ఉండి పాల్గొన్నదన్నారు. స్వాతంత్రం కోసం ఆనాటి జాతీయ నాయకులు ఏళ్ల తరబడి కాన్పూర్,మీరట్, కుట్ర కేసులో ఇరుక్కుని జైల్లో నిర్బంధించబడ్డారని, స్వాతంత్రం కోసం అనేకమంది ప్రాణాలు సైతం త్యాగం చేశారని, దేశానికి సంపూర్ణ స్వరాజ్యం కావాలని మొదట తీర్మానం చేసిన పార్టీ సీపీఐ అన్నారు. 98 ఏళ్ల సుదీర్ఘ చరిత్రలో అనేక పోరాటాలు అనేక త్యాగాలు చేసి అనేక విజయాలను సాధించిన చరిత్ర సీపీఐకు ఉన్నదన్నారు. నాటి నుండి నేటి వరకు పేద ప్రజలు, కార్మికులు,కర్షకులు, శ్రమజీవులు సమస్యల పరిష్కారం కోసం హక్కుల పరిరక్షణ కోసం సమరశీల పోరాటాలు అశేషత్యాగాలు చేసిన ఘన చరిత్ర సీపీఐకి ఉన్నదని తెలిపారు. స్వాతంత్ర పోరాటంలో ఏమాత్రం పాత్రలేని బ్రిటిష్ వారికి ఊడిగం చేసిన ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులు దేశాన్ని పరిపాలిస్తూ మతం పేరుతో కులం పేరుతో ప్రజలను విడదీస్తూ ఘర్షణలు పెట్టి మతోన్మాదాన్ని రెచ్చగొట్టి దేశాన్ని అల్లకల్లోలం చేస్తున్నాయని,దేశరాజ్యాంగాన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న వారికి గుణపాఠం చెప్పడానికి, నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి సమాయత్తం కావాలన్నారు.జిల్లా వ్యాప్తంగా నగర,పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వాడవాడల పండుగ వాతావరణంలో సీపీఐ 99 వార్షికోత్సవాల సందర్భంగా సభలు,ర్యాలీలు, పతాక ఆవిష్కరణలు, ఘనంగా జరపాలని బి.గిడ్డయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

భూ హక్కుల చట్టాన్ని రద్దు చేయాల్సిందే

ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య

విశాలాంధ్ర-పత్తికొండ: ప్రజల ఆస్తులకు భద్రత లేని ఏపీ భూ హక్కుల చట్టం 27/2023 ను రద్దు చేయాల్సిందేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి, సీనియర్ న్యాయవాదులు సురేష్ కుమార్, మై రాముడు లు డిమాండ్ చేశారు. బుధవారం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో సుంకం గేటు దగ్గర నుండి న్యాయవాదులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కలసి పట్టణ పురవీధుల గుండా అంబేద్కర్ సర్కిల్ కూడలి వరకు ర్యాలీ చేపట్టి నాలుగు స్తంభాల మండపం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు మూల స్తంభమైన న్యాయవ్యవస్థలో న్యాయమూర్తులు తీర్పులు త్వరగా చెప్పడానికి అధిక సంఖ్యలో జడ్జీలను నియమించుకొని న్యాయవ్యవస్థను మరింత అభివృద్ధి చేయవలసిన ప్రభుత్వాలు న్యాయ వ్యవస్థను ప్రజలకు దూరం చేసి తద్వారా భూకబ్జాలకు పాల్పడి,రాజ్యాంగ విరుద్ధంగా ప్రత్యామ్నాయ రాచరిక వ్యవస్థలను నిర్మించుకునే విధంగా భూ హక్కు చట్టం 27/2023 లాంటివి తీసుకురావడం రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కులను భంగపరచడమేనని అన్నారు. భూ హక్కుల చట్టం అమలులోకి వస్తే ముందుగా నష్టపోయేది చిన్న, సన్న కారు రైతులేనని,చట్టాన్ని రద్దు చేసేంతవరకు రాజకీయ నాయకులు,ప్రజా సంఘాలు న్యాయవాదులు చేసే పోరాటంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.రంగస్వామి, సిపిఐ మండల కార్యదర్శి డి. రాజా సాహెబ్, కారన్న, తెదేపా రాష్ట్ర నాయకులు బత్తిన వెంకటరాముడు, లోకనాథ్, కాంగ్రెస్ నాయకులు క్రాంతి నాయుడు,బిజెపి నాయకులు రంజిత్ కర్ని, సిపిఎం నాయకులు వెంకటేశ్వర రెడ్డి, లోక్ సత్తా పార్టీ నాయకులు ఆనందాచారి,ఎమ్మార్పీఎస్ నాయకులు సుభాష్ చంద్ర మాదిగ, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఈ రహదారి పై ప్రయాణం సాగేదెలా...?

జగనన్న పాలనలో రోడ్ల దుస్థితి

విశాలాంధ్ర -గోనెగండ్ల: గోనెగండ్ల మండలంలోని గాజులదిన్నె -కప్పట్రాళ్ల దారి కోతకు గురై అస్తవ్యస్తంగా మారింది. దారిలో అడుగడుగునా గుంతేలే కనిపిస్తున్నాయి. గాజులదిన్నె జలాశయం స్టేజి నుంచి కప్పట్రాళ్ల వరకు 14కి.మీ.ఉండే ఈ దారి దేవనకొండ-గోనెగండ్ల మండలాల ప్రజలకు ఎంతో ప్రాధాన్యమైంది.మరమ్మతులు చేపట్టాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు.వాహనాదారులు వాపోతున్నారు.

అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినతి

విశాలాంధ్ర - వెల్దుర్తి : రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి వర్కర్లు, హెల్పర్ల సమస్యలను పరిష్కరించాలని బుధవారం మండల పర్యటనకు వచ్చిన ఆర్థికశాఖమంత్రి బుగ్గనరాజేంద్రనాథ్ రెడ్డికి సిపిఐ టీ. కృష్ణ, వ్యవసాయ కార్మికసంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లుల ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమాదులు,చిలి పికృష్ణ, అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు చాందినీ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జీవిత ఖైదు

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : వావి వరుస లేని కుండా మృగంగాల వివరించి మతస్మితం లేని అబాగురాలి పై వయసు 19 సంవత్సరాలు అత్యాచారం చేసిన నిందితునికి కర్నూలు జిల్లా మహిళా స్పెషల్ కోర్టు న్యాయమూర్తి జి భూపాల్ రెడ్డి జీవిత కాలం కఠిన శిక్ష 2000 రూపాయలు జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు చెప్పారు. పి పి ఎస్ నరేంద్ర నాథ్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు నంద్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రాంతి నగర్ కు చెందిన తలారి పెద్ద అక్కకు ఒక కుమార్తె ఇద్దరు కొడుకులు ముగ్గురు పిల్లలు సరైన మతస్మితం లేని వీరే ఆమె భర్త అనారోగ్యంతో మృతి చెందగా కూలి పనులు చేసుకుంటూ పిల్లలను పోషించేది 2017 వ సంవత్సరం డిసెంబర్ 14వ తేదీన పిల్లలను ఇంట్లోనే ఉంచి కూలికి వెళ్ళింది ఆమె ఇంటి పక్కనే తరుసకు మరిది అయిన తలారి సంజీవ నివాసం ఉదయం 11 సమయంలో సంజీవ తన ఇంట్లో టీవీ రిమోట్ తీసుకోరా మంటూ మతిస్థిమితం లేని యువతికి చెప్పి ఇంట్లోకి పంపాడు ఆమె వెళ్లిన వెంటనే తాను వెళ్లి తలుపులు వేశాడు. ఇంట్లో అత్యాచారం జరిగిన తర్వాత నేర్చుకుంటూ యువతి బయటకు రాగా సమీపంలో ఉన్న నాన్న అమ్మ సంజీవ ఇంట్లో వెళ్లగా అతడు బట్టలు వేసుకోవడానికి చూసి నిలదీసింది దాంతో అతడు అక్కడి నుండి వెళ్లిపోగా సాయంత్రం జరిగిన విషయం తెలుసుకున్న తల్లి తన కుమార్తెను వివరించగా గడిచిన కొద్ది రోజులుగా తనపై సంజీవ అగైతానికి పాల్పడినట్లు చెప్పింది దాంతో పెద్దక్క నంద్యాల రూరల్ పోలీస్ లో స్టేషన్లో ఫిర్యాదు చేసింది నిందితుడు తలారి సంజీవ పై నంద్యాల రూరల్ సిఐ అభియోగ పత్రాలు దాఖలు చేశారు కేసు విచారణలో నిందితులపై నేరం రుజువు కావడంతో బ్రతికినంత కాలం జైలు శిక్షతోపాటు 2000 రూపాయలు జరిమిన చెల్లించాలని న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రభుత్వం నుండి సహాయం అందించాలని వారు తెలిపారు.

విద్యార్థులను అభినందించిన నారాయణ ఏజీఎం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: జిల్లా స్థాయి ఓపెన్ టైక్వాండో పోటీలలో కర్నూలు వెంకటరమణ కాలనీ నారాయణ పాఠశాల విద్యార్థులు అత్యధిక బంగారు పతకాలు సాధించడం అభినందనీయమని ఏజీఎం రమేష్ కుమార్ చెప్పారు. బుధవారం స్థానిక వెంకటరమణ కాలనీ నారాయణ పాఠశాలలో గోల్డ్ మెడల్స్ సాధించిన గౌతమ్ హర్షిత్ నాయుడు, వైష్ణవ గౌడ్, అంబరీష్, వై సుశ్విత్ సాయి,సిల్వర్ మెడల్స్ సాధించిన జైన్, భాను తేజ, సాయిబువన్, సాయి జస్వంత్,విశ్వంత్,వెంకట కళ్యాణ్, అంకిత్, మోహిత్, పార్థసారథిలను ఏజీఎం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థలలో చదువుతోపాటు విద్యార్థులకు అన్ని రంగాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దినేష్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ షాహిదా , టైక్వాండో కోచ్ వెంకటేష్,అధ్యాపక బృందం పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలు

విశాలాంధ్ర - వెల్దుర్తి : మండల కేంద్రంలో రూ.5.77కోట్ల నిధులతో నూతనంగా నిర్మించిన సిహెచ్సీ కేంద్రాన్ని పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కె.శ్రీదేవి,జడ్పిచైర్మన్ ఎర్రబోతు పాపిరెడ్డి,కర్నూలు మేయర్ బి.రామయ్యలతో కలిసి ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. మండల కేంద్రం నుండి రామళ్ళకోట గ్రామం వరకు పది కిలోమీటర్ల మేర రూ.12 కోట్ల నిధులతో నిర్మించినరోడ్డును ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు పరుస్తుందన్నారు. మండలంలోని గ్రామాలలోని ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకే నేడు 30 పడకల సిహెచ్ సి ఆసుపత్రిని ప్రభుత్వం నిర్మించడం జరిగిందన్నారు. రామళ్ళకోట గ్రామానికి రోడ్డు లేకపోవడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ, ఎమ్మెల్యే కె.శ్రీ దేవి సహకారంతో రోడ్డును నిర్మించడం జరిగిందన్నారు. ఈ దఫ డోన్ నియోజకవర్గ అభివృద్ధి చేయడం జరిగిందని, తరువాత పత్తికొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని పదే పదే కె.శ్రీ దేవి తనకు వివరిస్తూ వస్తుందని, వచ్చే దఫాలో పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ మాధవి,ఆసుపత్రి సూపరిండెంట్ ఎం.బాలచంద్రారెడ్డి, ఏపిఎంఎస్ఐడిసి ఎస్ఈ రమేష్రెడ్డి, ఈఈ వివకుమార్, తాసిల్దార్ శివ రాముడు, ఆర్అండ్ బిఅధికారులు, మెడికల్ అధికారులు,చెరుకుల పాడు ప్రదీప్ రెడ్డి ,ఆసుపత్రి సిబ్బంది, మండల కన్వీనర్ రవి రెడ్డి కృష్ణగిరి వెల్దుర్తి మండల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే కరువు సహాయక చర్యలు ప్రారంభించాలి

పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు పూర్తిచేయాలి... ఏపీ రైతుసంఘం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ప్రభుత్వం తక్షణమే కరువు, తుఫాన్ బాధితుల సహాయక చర్యలు ప్రారంభించాలని, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు పూర్తిచేయాలని ఏపీ రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాధం డిమాండ్ చేశారు. బుధవారం సీఆర్ భవన్‌లో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18,19 తేదీలలో ఏపీ రైతుసంఘం 10వ జిల్లా మహాసభలు ఎమ్మిగనూరు పట్టణంలో నిర్వహించడం జరిగిందన్నారు.ఈ మహాసభలో జిల్లాలో రైతు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి 10 తీర్మాణాలు చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడి కరువు విలయతాండవం చేస్తుందన్నారు. రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రాక అప్పులపాలైనారన్నారు. ప్రభుత్వం జిల్లాలో 24 మండలాలను కరువు మండలాలు ప్రకటించినా నేటి వరకు సహాయక చర్యలు చేపట్టలేదన్నారు. గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పథకం పనులు చేపట్టాలన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న గుండ్రేవుల, వేదవతి, ఆర్డీఎస్ ప్రాజెక్టులు పూర్తిచేయాలన్నారు. హంద్రీ నివా పరివాహన ప్రాంతంలోని 106 చెరువులను నింపాలన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి 77 చెరువులను హంద్రీనివా నీటితో నింపుతున్నట్లు కోట్లు ఖర్చుపెట్ట బహిరంగ సభలో చెప్పినా నేటికి 7చెరువులకు మాత్రమే నీరు నింపారని విమర్శించారు. హంద్రీనివా పరివాహ ప్రాంతంలో ఇంత వరకు అంతర్గత కాలువలు తీయకపోవడం వలన రైతులు పంటలు సాగు చేసుకోవడానికి నీరు రావడం లేదన్నారు. ప్రభుత్వం కోసిగి, కౌతాళం, కోడుమూడు, ఎమ్మిగనూరు తదితర ప్రాంతాలలో మోటార్లకు మీటర్లు బిగించేందుకు అధికారులు ప్రయత్నిసున్నారని ఇటువంటి కార్యక్రమాన్ని విరమించుకోవాలన్నారు. లేనిపక్షంలో రైతుల ఆగ్రహానికి గురికావలసి వస్తుందని ,రైతులు గ్రామాలలో అడ్డుకోవడమే కాకుండా గ్రామాలకు వెళితే తరిమితరిమి కొడతారన్నారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ది ఉంటే వెంటనే గ్రామాల్లో రైతులను ఆదుకోవాలని లేనిపక్షంలో 2024 ఎన్నికలలో రైతులు, ప్రజలు తగిన బుద్దిచెపుతారన్నారు.అనంతరం రైతుసంఘం జిల్లా కార్యదర్శి పంపన్నగౌడ్ మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారం కోసం ఏపీ రైతుసంఘం అనేక పోరాటాలు చేసిందన్నారు. రైతుసంఘం పోరాటాల ఫలితంగానే హంద్రీనివా, గురురాఘవేంద్ర లాంటి ప్రాజెక్టులు వచ్చాయన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు పూర్తిచేసి , తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలన్నారు. నూతన కమిటీ ఎన్నిక....గౌరవాధ్యక్షునిగా కె.జగన్నాధం,అద్యక్షునిగా కె.నాగేంద్రయ్య, ఉపాధ్యక్షులుగా బి.గిడ్డయ్య, తిమ్మయ్య, రాజాసాహేబ్, సహాయ కార్యదర్శులుగా డి శ్రీనివాసులు, నర్సప్ప, అంజనయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు ప్రభుత్వం నెరవేర్చాలి

వంటా వార్పు ద్వారా నిరసన తెలియచేసిన అంగన్‌వాడీలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు తమ పోరాటం ఆగదని అంగన్‌వాడీలు బుధవారం కర్నూల ధర్నా చౌక్ వద్ద వంటావార్పు కార్యక్రమం నిర్వహించి నిరసన తెలియచేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప,నగర కార్యదర్శి జీ చంద్రశేఖర్, సీనియర్ నాయకులు మనోహర్‌మాణిక్యం,సీఐటీయూ నాయకులు రాధాకృష్ణ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆనంద్‌బాబులు మాట్లాడుతూ అంగన్‌వాడీలు గత 9రోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. పాదయాత్రలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు నిలపెట్టుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం అం గన్‌వాడీలకు ఇస్తున్న వేతనం ప్రకారం ఇక్కడ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో లక్షమంది అంగన్‌వాడీలు ఉన్నారని ప్రభుత్వందిగి వచ్చి అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరి ంచకపోతే రాబోయో 2024 ఎన్నికలలో ఈ ప్రభుత్వానికి అంగన్‌వాడీల ఆగ్రహానికి గురికాకతప్పదన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బాలదుర్గమ్మ ,చౌడేశ్వరి, ఏఐటీయూసీ నాయకులు రామాంజనేయులు,అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు కామేశ్వరి ,బాలదుర్గమ్మ, నాగమణి ,మహేశ్వరి ,చౌడేశ్వరి ,సునంద,రాధిక,తదితరులు పాల్గొన్నారు.అంగన్‌వాడీ సెంటర్‌కు తాళం...... రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీలు ఆందోళన చేస్తుంటే నగరంలోని గరీబ్‌నగర్ అంగన్‌వాడీ టీచర్ ఆందోళనలో పాల్గొనకుండా సెంటర్ తీసి ఉంచడంతో అంగన్‌వాడీలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అంగన్‌వాడీ సెంటర్‌కు తాళం వేయించారు.అంగన్‌వాడీలు,ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు ఉన్నారు.

మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య

సీఎం జగన్ ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ఉద్యమం ఉధృతం సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య

ఆదోనిటౌన్ : ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య డిమాండ్ చేశారు. బుధవారం అంగన్వాడీలు నిర్వహిస్తున్న నిరవదిక సమ్మె 9వ రోజులో భాగంగా ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ పట్టణ గౌరవాధ్యక్షులు టీ.వీరేష్, సిఐటియు నాయకులు తిప్పన్న ఆధ్వర్యంలో రోడ్డుపై వంట వార్పు కార్యక్రమం చేపట్టి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల సమయంలో ఎన్నో అమలు కానీ హామీలను ఇచ్చారని, అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్ళు కావస్తున్నా ఆ హామీలను నెరవేర్చకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం చేపట్టే ఏ సర్వేలకైనా అంగన్వాడీలను ఉపయోగించుకునే ఈ ప్రభుత్వం వారు అడిగే న్యాయమైన సమస్యలకు పరిష్కారం చూపకపోవడం దారణమన్నారు. కొన్నిచోట్ల సమ్మెలో పాల్గొంటున్న అంగన్వాడీలను భయపెట్టి బలవంతంగా సెంటర్ లను తెరిపిస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. భారతదేశం ప్రజాస్వామ్య దేశమని ఈ దేశంలో అన్యాయానికి గురయ్యే ఎవరైనా తమ నిరసనను తెలిపే హక్కు కలిగి ఉంటారన్న విషయాన్ని మరిచి ఎమ్మెల్యేలు, మంత్రులు ఈదుశ్చర్యలకు పాల్పడడం సరైంది కాదన్నారు. అంగన్వాడిలు భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాలకు పూర్తిగా తమ మద్దతు ఉంటుందని వారు తెలిపారు.సిపిఐ పట్టణ మండల కార్యదర్శిలు ఎస్ సుదర్శన్ కల్లుబావి రాజు ఏపీఅంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు ఎ.విజయ్, సిఐటియు నాయకులు ఈరన్న ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు గౌసియ బి, జానకి, ఈ, శారద, ప్రభావతి, గీతాదేవి, రాజేశ్వరి పాల్గొన్నారు.

ఆస్పరి : అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలంటూ చేస్తున్న సమ్మెలో భాగంగా బుధవారం వంటా-వార్పుతో అంగన్వాడీలు నిరసన తెలియజేశారు.స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద ప్రాజెక్టు పరిధిలోని ఆస్పరి, దేవనకొండ మండలాలకు చెందిన అంగన్వాడీలు దీక్షాశిబిరం వద్దే వంట-వార్పుతో నిరసనలు తెలిపారు. ఏఐటీయూసీ మండల కార్యదర్శి కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకురాలు విజయలక్ష్మి, జ్యోతి, ప్రమీలమ్మ, విమల, సజీవమ్మ, సరోజ, చిట్టెమ్మ లు మాట్లాడుతూ అంగన్వాడీల సమ్మెను ప్రభుత్వం ఆషామాషీగా తీసుకుంటోందని, బలవంతంగా సెంటర్ల తాళాలు పగులకొట్టి చిన్నారులు రాకున్నా సెంటర్లను నిర్వహిస్తున్నారన్నారు. పిల్లల తల్లిదండ్రులు కూడా తమకే మద్దతిస్తున్నారన్నారు.జనసేన పార్టీ మండల కన్వీనర్ అరవింద్ మండల నాయకులు రంజీత్, వీరేష్, హనుమేష్, విశ్వనాథ్,సంజీవరాజులు నిరవధిక సమ్మె శిబిరాన్ని సందర్శించి అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు మద్దతు ప్రకటించారు.సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, ఆంజనయ్య, రంగన్న, తదితరులు పాల్గొన్నారు.

పెద్దకడబూరు : అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిలుపుకోవాలని ఏఐటీయూసీ తాలూకా గౌరవ అధ్యక్షులు బాస్కర్ యాదవ్, సీపీఐ మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజినయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మెకు ఏఐటీయూసీ,సీపీఐ, రైతు సంఘం తరపున సంపూర్ణ మద్దతు తెలిపారు.సిపిఎం నాయకులు తిక్కన్న, రైతు సంఘం జిల్లా కార్య వర్గ సభ్యులు పరమేష్, ఎమ్మిగనూరు సీపీఐ మండల కార్యదర్శి చిన్నన్న, భీమన్న, అంగన్వాడీ సంఘం నాయకులు జయమ్మ, చిట్టెమ్మ, అయ్యమ్మ, థెరీసమ్మ, ఆదిలక్ష్మీ, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

వెల్దుర్తి : తపు డిమాండ్లను పరిష్కరించాలని అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు చేస్తున్న దీక్ష బుధవారం నాటికి 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పట్టణంలో బిక్షాటన చేస్తూ వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. నిరసన కార్యక్రమంలోనాయకురాలుఈదమ్మ,చాందినీ,వెంకటేశ్వరమ్మ, పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధి పనుల పై రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సమీక్ష

విశాలాంధ్ర - పత్తికొండ : అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పేర్కొన్నారు. బుధవారం పత్తికొండలో పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై జిల్లా, నియోజకవర్గ,మండల స్థాయి అధికారులతో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ప్రస్తావించిన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి త్వరితగతిన పనులను మంజూరు చేయించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ జరిగిన తర్వాత వచ్చిన మొదటి 5 సంవత్సరాలు కీలకమైన సమయమని, ఆ సమయంలో తీసుకున్న నిర్ణయాల ప్రభావం తర్వాతి సంవత్సరాలలో చూడడం జరిగిందన్నారు. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ తర్వాత శివరామకృష్ణన్ కమిటీ అన్ని ప్రాంతాల అభివృద్ధికి డీ సెంట్రలైజ్డ్ అడ్మినిస్ట్రేషన్ అవసరం అని, ముఖ్యంగా రాష్ట్రంలో వెనుకబడిన రాయలసీమ జిల్లాలైన కర్నూలు, కడప, చిత్తూరు, అనంతపురం జిల్లాలతో పాటు ప్రకాశం, నార్త్ కోస్టల్ ప్రాంతాలలో వికేంద్రీకరణ అవసరం అని చెప్పినప్పటికీ అప్పటి ప్రభుత్వం ఇంకో విధంగా పాలసీలను అమలు చేసిందన్నారు. 2019 సంవత్సరంలో వచ్చిన కొత్త ప్రభుత్వం వాటిని సరి దిద్దాలని అనుకునే లోపు కరోనా లాంటి భయంకరమైన పరిస్థితులను ఎదుర్కోవడం జరిగిందన్నారు.. అయినప్పటికీ అభివృద్ధి, సంక్షేమం లో భాగంగా సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ ల ఏర్పాటు, నాడు నేడు కింద విద్యా, వైద్య రంగంలో అభివృద్ధి తదితర కార్యక్రమాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేశామన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పేదవారిని ఆదుకోవడమే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు..ఒకేసారి లక్షకు పైగా నిరుద్యోగ యువతకు సచివాలయ ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని, ఉపాధ్యాయులు, వైద్యులు,సచివాలయ ఉద్యోగులు అందరూ నిబద్ధతతో పని చేయాలని సూచించారు. కోవిడ్ -19 లాంటి భయంకరమైన పరిస్థితులలో పని చేసిన ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఈ సందర్భంగా మంత్రి ధన్యవాదాలు తెలిపారు. సమీక్షలో భాగంగా పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ లే అవుట్ లేని గ్రామాలు కూడా ఉన్నాయని, ఆ గ్రామాలలో ఉన్న అర్హులైన పేదలకు ఇళ్ల కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పత్తికొండ నియోజకవర్గానికి సంబంధించి 2,542 అర్హులైన పేదలకు ఇళ్ల కేటాయించడానికి డిపిఆర్ సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపడం జరిగిందని హౌసింగ్ పిడి వివరించారు. వెలుగోడు-గడివేముల-కాల్వ-వెల్దుర్తి-క్రిష్ణగిరి-కోటకొండ-ఏడులదేవరబండ, వెలుగోడు - గడివేముల కాల్వ వెల్దుర్తి కృష్ణగిరి పి.కోటకొండ ఈదులదేవరబండ రహదారి, వెలుగోడు - గడివేముల -కాల్వ - వెల్దుర్తి-క్రిష్ణగిరి- పి.కోటకొండ - ఈదులదేవరబండ రోడ్డు, ప్యాపిలి - పత్తికొండ 9/7 నుండి 32/7 కిమి వరకు రహదారి విస్తరణ, మద్దికెర - పత్తికొండ - దేవనకొండ రహదారిని 10/8 నుండి 25/8 కిమీ వరకు విస్తరణ, వెల్దుర్తి - కటారుకొండ ఆర్ అండ్ బి రోడ్డు నుంచి తొగర్‌చేడు వరకు, వెల్దుర్తి - కోడుమూరు ఆర్ అండ్ బి రోడ్డు నుండి టి.గోకులపాడు వరకు బిటి రెన్యువల్స్ రోడ్డు, వెల్దుర్తి మండలంలోని వెల్దుర్తి గ్రామంలో ఉన్న డ్రైన్ కనెక్షన్ సమీపంలో హీరో హెూండా షోరూమ్ నుండి పోలీస్ స్టేషన్ వరకు రోడ్డు ఎడమ వైపున సీసీ డ్రైన్ అందించాలని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తెచ్చారు. వీటితో పాటు తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, వెల్దుర్తి మండలం గోవర్ధనగిరిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణం., కృష్ణగిరి గ్రామం లో బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ నిర్మాణం చేపట్టాలని కోరారు...మంత్రి స్పందిస్తూ రోడ్ల నిర్మాణానికి తగిన ఎస్టిమేట్స్ పంపాలని అధికారులను ఆదేశించారు..జల్ జీవన్ మిషన్ కింద చేపట్టిన పనులను మొదట పంపింగ్ మెయిన్,తర్వాత డిస్ట్రిబ్యూషన్ మెయిన్ పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు.తుగ్గలి మండలాన్ని త్వరలోనే కరువు మండలంగా ప్రకటించే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ఆర్డిఓ రామలక్ష్మి, జిల్లా, నియోజకవర్గ,మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, గురువారం 21, డిసెంబర్ 2023

ముక్కోటి ఏకాదశికి తరలిరండి

విశాలాంధ్ర – డోన్ రూరల్: ముక్కోటి ఏకాదశి పండుగ మహోత్సవానికి కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి భక్తులు తరలిరావాలని ఆలయ ధర్మకర్త అలా మోహన్ రెడ్డి అన్నారు. ఈనెల 23న ఆవులదొడ్డి గ్రామ సమీపంలో లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయం సన్నిధానంలో ముక్కోటి ఏకాదశి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు బుధవారం గోడపత్రికలను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ లక్ష్మీవెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించడమే కాకుండా నూతన కళ్యాణ మండపం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆలయంలో ప్రత్యేక పూజలు తోపాటు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే పట్టణంలోని పాత బస్టాండ్ దుర్గమ్మ గుడి వద్ద నుంచి స్వామి సన్నిధానం వరకు ఉచిత

బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు భక్తులు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. గోడ పత్రికలు ఆవిష్కరణలో అబ్దుల్లా, లక్ష్మీనారాయణ, కడిమెట్ల నారాయణ, నాగరాజు, రమణ మోహన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

వినూత్న రీతిలో అంగన్వాడీల భిక్షాటన

విశాలాంధ్ర-పాణ్యం: పాణ్యం మండలం లో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్ లో అంగన్వాడి వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని జరుగుతున్న 9వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా చేసి అక్కడినుండి బస్టాండ్ సెంటర్లో అంగన్వాడీలు భిక్షాటన చేసి ప్రభుత్వంపై వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడి వర్కర్స్ హ్యాండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు వెంకటమ్మ అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బాల వెంకటేష్, సిఐటియు మండల కార్యదర్శి భాస్కర్ గారు హాజరై వారు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో అంగన్వాడీలకు అడుక్కుతినే పరిస్థితిలో దాపరిచాయని 9 రోజుల నుండి సమ్మె చేస్తున్న సమస్యలు పరిశించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా దుర్మార్గంగా వ్యవహరిస్తూ అంగన్వాడి సెంటర్లను సచివాలయ సిబ్బందితో ఐకెపి వాళ్ళతో నడపాలని నిర్ణయించడం అన్యాయమని పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తాళాలు బద్దలు కొడితే సెంటర్లు నడవవని టీచర్లు ఆయాలు ఉంటేనే సెంటర్లు నడుస్తాయని జ్ఞానోదయం ప్రభుత్వానికి త్వరలో బోధపడుతుందని అన్నారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయాలని అనేక దశలవారీగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఇంతవరకు పరిష్కారం చేయకపోవడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని లేనిచో రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు ప్రతాప్, వెంకటమ్మ,స్వరూప మరియమ్మ,ప్రభాతమ్మ, లలితమ్మ,అనసూయ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర పోటీలపై అశ్రద్ధ వద్దు

విశాలాంధ్ర –ఉయ్యాలవాడ: ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలపై గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు అశ్రద్ధ చెప్పకుండా అప్రమత్తంగా ఉండి క్రీడలను విజయవంతం చేయాలని ఎంపీడీవో ఉమామహేశ్వర రావు ఆదేశించారు. బుధవారం స్థానిక మోడల్ స్కూల్లో ఈనెల 26 నుండి గ్రామస్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీలపై సమీక్ష నిర్వహించారు. గ్రామాలలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో క్రీడా మైదానాల్లో క్రీడాకారులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, ఖోఖో వంటి క్రీడా పోటీల నిర్వహణ కోసం మైదానం సిద్ధం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ ప్రతాప్‌రెడ్డి, ఈఓపిఆర్‌డి వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖరయ్య, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర – నంద్యాల: నంద్యాల పట్టణం గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూలు క్రీడాకారులు జాతీయ స్థాయి త్రోబాల పోటీలకు ఎంపిక య్యారు. జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను పాఠశాల డైరెక్టర్ పి షేక్షావలిరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా షేక్షావలిరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 10 నుంచి 12 వరకు నంద్యాల కేఎన్ఎం మున్సిపల్ స్కూల్లో ఎస్ జిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారని తెలిపారు. పోటీల్లో అండర్ 14 విభాగంలో అక్షయ జ్యోతి, మణికంఠ, జాతీయ స్థాయికి ఎంపికయ్యారని, అండర్-17 విభాగంలో కే.పాండురంగ రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీల్లో సత్తాచాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఈనెల 20న పాఠశాల ఆవరణంలో రాష్ట్రస్థాయి పోటీల్లో గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్న క్రీడాకారులకు గురురాజా విద్యా సంస్థ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి మెడల్స్, ప్రశంసపత్రాలతో క్రీడాకారులను అభినందించి సత్కరించారు. ఈకార్యక్రమంలో త్రోబాల్ క్రీడలో విజయం సాధించేందుకు కోసం కృషిచేసిన వ్యాయామోపాధ్యాయుడు సుబ్బారావును ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

నియోజవర్గ మహిళా కమిటీలు నియామకం

విశాలాంధ్ర– బనగానపల్లె: బనగానపల్లె భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు స్వాతి, రాష్ట్ర మహిళా కార్యవర్గ సభ్యులు శ్రీలక్ష్మి, బనగానపల్లె ఐదు మండలాల మహిళలను కమిటీలు అసెంబ్లీ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్ తీసుకొచ్చిన ఘనత బిజెపి ప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి దక్కిందన్నారు. అలాగే మహిళల కొరకు సుకన్య యోజన సమృద్ధి పథకం, బేటీ బచావో బేటి పడావో, సాటఫ్ ఇండియాలో మహిళలకు సముచిత స్థానం సాయుధ బలగాలల్లో శాశ్విత సభ్యత్వం మహిళల కొరకు తీసుకురావడం జరిగిందని అలాగే వైసీపీ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని తెలియజేయుట కొరకు మహిళా కమిటీలు నియోజవర్గ వ్యాప్తంగా మహిళా కమిటీలు నియమిస్తున్నట్టు తెలిపారు.సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి శివన్న యాదవ్, మండలం అధ్యక్షులు యాదగిరి, మైనార్టీ మోర్చ అధ్యక్షుడు జాహిద్, రాజేశ్వరమ్మ మైనార్టీ మహిళ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చాందిని, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర– నంద్యాల రూరల్: మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య ఆధ్వర్యంలో మాల మహానాడు రాయలసీమ జిల్లాల నూతన కమిటీని ఏకగ్రీవముగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మేకల లింగస్వామి తెలిపారు. బుధవారం స్థానిక కార్యాలయం నందు ఎన్నికైన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాల మహానాడు రాయలసీమ మహిళా అధ్యక్షురాలుగా గుర్రంలక్ష్మి, మాల మహానాడు రాయలసీమ న్యాయవిభాగపు అధ్యక్షులుగా న్యాయవాది డక్కా నడిపి చింతలయ్య అలాగే నంద్యాల మాల మహానాడు ఉద్యోగ సంఘము అధ్యక్షుడిగా బండారు వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. మాలమహానాడు రాష్ట్ర గౌరవాధ్యక్షుడు మేకల లింగస్వామి మాట్లాడుతూ మాలలు భవిష్యత్తు తరాలకు ప్రతి రంగంలో మాలలకు సామాజికంగా జరుగుతున్న వివక్షతను కుల విష సంస్కృతిని మనువాద భావజాలాన్ని రూపుమాపవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మాలలు ఆర్థికంగా సామాజికంగా బలోపేతం కావడానికి మరియు ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను సకాలంలో అర్హులైన వారికి మంజూరయ్యేలాగున పై నాయకులు కృషి చేయాలన్నారు.గతంలో ఉన్న ఎస్సీ కార్పొరేషన్,ఎస్సీల సబ్ ప్లాన్ నిధులను తిరిగి పునరావృత్తం అయ్యేలా ఉద్యమాలు చేయాల్సి బాధ్యత తమపై ఉందన్నారు. ఈ సమావేశంలో వెంకట్, ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమరాజ్యం సృష్టికర్త సీఎం జగన్-ఎమ్మెల్యే శిల్పా

విశాలాంధ్ర – నంద్యాల: నంద్యాల పరిధిలోని 37వ వార్డు నందమూరినగర్ లో 196వ రోజు కౌన్సిలర్ శంషాద్, వార్డు ఇంచార్జ్ యూసుఫ్ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మరోసారి జగనన్న ముఖ్యమంత్రి కావాలని ప్రతిఒక్కరూ నిండు మనసుతో ఆశీర్వదించాలని ప్రజలను ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాలలో

వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం, అభివృద్ధి గతంలో కంటే ఇప్పుడు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని, అది చూసి టిడిపి నాయకులు అభివృద్ధి జరగలేదంటూ తప్పుడు ప్రచారాలు చేయడం మొదలు పెట్టారని, ఎన్ని కుయుక్తులు చేసినా ప్రజలను మోసం చేయలేరని, టీడీపీ నాయకులకు ఎలక్షన్ల సమయంలో మాత్రమే ప్రజలు గుర్తుకొస్తారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాబునిసా, కమిషనర్ రవి చంద్రరెడ్డి, ఆటోనగర్ ప్రెసిడెంట్ జాకీర్, వైసీపీ నాయకులు అస్లాం, మాలిక్, వసింఖాన్, సర్దార్, కౌన్సిలర్స్ కలాం భాష, బషీద్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సలాముల్లా, రెవిన్యూ, మున్సిపల్ సిబ్బంది, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

పశుసంవర్ధక శాఖలో అక్రమ క్లస్టర్ విధానాన్ని నిలిపివేయాలి

విశాలాంధ్ర– కర్నూలు సిటీ : పస్సంవర్ధక శాఖలో క్లస్టర్ విధానాన్ని తక్షణమే నిలిపివేయాలని ఏపీ నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నేరియన్స్ ఫెడరేషన్ జిల్లా చైర్మన్ జి. వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం కర్నూలు ఏపియంజిఓ హెూం నందు కర్నూలు, ఆదోని డివిజన్ల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆన్లైన్ ప్రగతి నివేదికలు, గ్రామీణ రైతాంగానికి మెరుగైన పశువైద్యం అందించాలని చెబుతూ అప్ గ్రేడైజేషన్ , రీడిప్లాయిమెంట్, రీ ఆర్గనైజేషన్, రేషనలైజేషన్ ప్రస్తుతం క్లస్టర్ విధానం పేర్లతో ఈ శాఖలో అధికారుల పోస్టులను పెంచుకోవడం ,నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నేరియన్స్ యొక్క పోస్టులను తగ్గించడం ఒక అలవాటుగా మారిపోయిందని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వం నుంచి ఎటువంటి విధానపరమైన ఉత్తర్వులు లేనప్పటికీ అధికారులు క్లస్టర్ విధానం పేరుతో వెటర్నరీ డిస్పెన్సరీలో పనిచేసే వెటర్నరీ అసిస్టెంట్ లను, ఏరియా పశువైద్యశాలలో పనిచేసే లైవ్ స్టాక్ అసిస్టెంట్ లను, గ్రామీణ పశు వైద్యశాలల్లో

పనిచేసే 20 నుండి 30 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న జూనియర్ వెటర్నరీ ఆఫీసర్స్ మరియు వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ ను కూడా ఏకపక్షంగా సచివాలయాల్లోని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్లతో సమానంగా క్లస్టర్ విధానంలోకి తీసుకొని వచ్చే దుర్మార్గమైన ప్రతిపాదనలు తయారు చేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పు పట్టారు. 4వ ప్రమోషన్ క్యాడర్ అయినా వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కు అన్ని రకాలుగా అర్హతలు ఉన్నాయని, ఆ కేడర్ కు గెజిటెడ్ హెూదా ఇవ్వాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం శాఖ ఫీడరర్ పోస్టు అయిన వెటర్నరీ అసిస్టెంట్ కన్నా తక్కువ పోస్ట్ అయిన పశు సంవర్ధక శాఖ సహాయకుల తో సమానంగా క్లస్టర్ పేరుతో ప్రతిపాదనలు తయారు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. యల్ యస్ ఏ జిల్లా అధ్యక్షుడు జి.బజారి మాట్లాడుతూ క్లస్టర్ విధానం పేరుతో కేడర్లను నాశనం చేయాలనే ఆలోచన ను అధికారులు విరమించుకోకపోతే ఏపీఎన్జీవోస్ నాయకత్వం సహకారంతో ఎటువంటి ఉద్యమానికైనా సిద్ధమని హెచ్చరించారు.వెటర్నరీ అసిస్టెంట్ జిల్లా అధ్యక్షులు కే రామకృష్ణ మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖలో రాష్ట్ర పశు సంవర్ధక శాఖ అధికారుల సంఘానికి రాష్ట్ర అధ్యక్షులుగా సంచాలకులు ఉండటం, ఆయన పశు వైద్యునిగా చేస్తూ డైరెక్టర్ గా వుంటూ అధికారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ క్యాడర్లను నిర్వీర్యం చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో జే వి ఓ వీఎల్ ఓ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. రంగన్న,ఉపాధ్యక్షులు వై. జనార్దన్ రెడ్డీ, యం .యం. డి .యూసుఫ్ , ఉమా మహేశ్వరి దేవి, కె.బాబురావు , యం.సి.గంగ, కే.సులోచన,ఎల్ .యస్. ఎ. జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సి. సుబ్బరాయుడు, వెటర్నరీ అసిస్టెంట్ జిల్లా కార్యదర్శి లక్ష్మీదేవి పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రోత్సహించుటకు కౌశల్ సైన్స్ క్విజ్ పోటీలు

విశాలాంధ్ర – కర్నూలు సిటీ : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులలో నిబిడీకృతమైన సృజనాత్మకతను వెలికితీసి ప్రోత్సహించుటకు భారతీయ విజ్ఞాన మండలి ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి సంయుక్తంగా నిర్వహించే ప్రతిభాన్వేషణ కౌశల్ సైన్స్ క్విజ్ పోటీలని డీఈవో డాక్టర్ వి రంగారెడ్డి చెప్పారు. బుధవారం వెంకాయపల్లి రవీంద్ర గ్లోబల్ స్కూల్లో కౌశల్ 2౩23 క్విజ్ ప్రోగ్రాం నిర్వహించారు. కార్యక్రమంలో డిఇఓ డాక్టర్ వి రంగారెడ్డి,రవీంద్ర విద్యాసంస్థల చైర్మన్ జి.వి.యం. మోహన్ కుమార్, రవీంద్ర గ్లోబల్ స్కూల్ సిఇఓ జి.వంశీధర్ లు పాల్గొన్నారు. డీఈవో డాక్టర్ వి రంగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న సృజనాత్మక వెలికి తీసేందుకు సైన్స్ క్విజ్,పోస్టర్ ప్రజెంటేషన్ వంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. జిల్లా స్థాయిలో జరుగుతున్న ఈ పోటీలలో విజయం సాధించిన టీం రాష్ట్రస్థాయికి వెళ్లి రాష్ట్రస్థాయిలో కర్నూలును ప్రథమ స్థానంలో నిలుపుతారన్న ఆశాభావాన్ని డీఈవో వ్యక్తం చేశారు.

రవీంద్ర విద్యాసంస్థల చైర్మన్ జి. వి .యం .మోహన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థులో ఏదో ఒక తెలియని సృజనాత్మక శక్తి దాగి ఉంటుందని, ఆలోచనలు అన్ని చిన్న పుస్తక రూపంలో రాసి ఉపాధ్యాయులకు చూయించి ఆ ఆలోచన అనే అనుభూతిని బయటికి తెచ్చినపుడు తప్పకుండా వాటికి కార్యరూపం దాల్చే బాధ్యతను ఉపాధ్యాయులు చేపడతారని చెప్పారు. కార్యక్రమంలో కర్నూలు మండల ఎంఈఓ వినోద్ కుమార్, రాష్ట్ర కౌశల్ అకడమిక్ కోఆర్డినేటర్ కుమార్ బాబు ,జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ రంగమ్మ ,రిడ్జ్ స్కూల్ సిఇఓ జి.గోపీనాథ్,రవీంద్ర గ్లోబల్ స్కూల్ సిఇఓ జి.వంశీధర్, ఆయా పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. క్విజ్ లో మొత్తం 36 పాఠశాలలు పాల్గొనగా, పోస్టర్ ప్రజెంటేషన్ కు జనరల్ విభాగంలో 72 మంది, భారతీయ శాస్త్ర సాంకేతిక రంగంలో శాస్త్రవేత్తల సేవలు విభాగంలో 72 మంది విద్యార్థులు పాల్గొన్నారు. క్విజ్ పోటీలలో గుడికల్ జడ్పీహెచ్ హై స్కూల్ ప్రథమ స్థానం, వెల్దుర్తి కేజీబీవీ ద్వితీయ స్థానం, చెరుకులపాడు జడ్పీహెచ్ఎస్ స్కూల్ తృతీయ స్థానం,పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలలో పెంచికలపాడు జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థి టి షహీన్ ప్రథమ స్థానం (పర్యావరణం కోసం జీవన విధానం) ఆస్పరి మోడల్ స్కూల్ విద్యార్థి పి మహేష్ ద్వితీయ స్థానం, పెద్దకడబూరు మోడల్ స్కూల్ విద్యార్థి కె.ధరణీధర్ తృతీయ స్థానం, చెరుకులపాడు జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థి ఏ రేణుక (విజ్ఞాన శాస్త్రం కోసం శాస్త్రవేత్తలకృషి)ప్రథమ స్థానం, పత్తికొండ ఏపీఎంఎస్ విద్యార్థి బిందు ద్వితీయ స్థానం, పల్లె జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థి జే ఉమాదేవి తృతీయ స్థానంలో నిలిచారు.

అధికారులు ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి

విశాలాంధ్ర – ఆదోని రూరల్ : దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, తమిళనాడులో కోవిడ్-19 సరికొత్త రకం జేఎన్-1 వైరస్ గుర్తించడంతో పట్టణ ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని, అధికారులు తప్పనిసరిగా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బోయ నీలకంతప్ప,కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యనిర్వహక అధ్యక్షుడు దిలీప్ దోక అధికారులకు తెలియజేశారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆదోని పట్టణ ప్రజలు దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, తమిళనాడులో వ్యాపారాలకు,యాత్రలకు అధిక సంఖ్యలో రాకపోకల కొనసాగిస్తున్నారని గుర్తు చేశారు. అధికారులు అప్రమత్తంతో జేఎన్-1 వైరస్ ను కట్టడి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పట్టణ ప్రజల ఆరోగ్య దృష్ట్యా మునిసిపల్ శానిటేషన్ అధికారులు ప్రతి వార్డు నందు పారిశుద్ధ్య పనులు మరింత శ్రద్ధ వహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ముందస్తు జాగ్రత్త చర్యగా ఆసుపత్రుల్లో వైరస్ సంబంధించిన మందులను సమకూర్చుకోవాల్సినదిగా అధికారులకు విజ్ఞప్తి చేశారు. పట్టణ ప్రజలు కోవిడ్ 19 కొత్త వైరస్ బారిన పడకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సబ్ కలెక్టర్ పట్టణ ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతిరావు,పట్టణ కార్యదర్శి సాయినాథ్,యువజన అధ్యక్షుడు దేవి శెట్టి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీ

విశాలాంధ్ర – నంద్యాల: నంద్యాల పట్టణం 36వ వార్డులో కౌన్సిలర్ నాగిని రవి సింగారెడ్డి లబ్ధిదారులకు డా. వైఎస్ ఆర్ ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవి చంద్రారెడ్డి, మున్సిపల్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా.అంకిరెడ్డి, వార్డు ఇన్చార్జి పూర్ణిమ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నాగిని రవి సింగారెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ దేశంలోని ఏ రాష్ట్రంలో చేపట్టని అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని, ప్రధానంగా విద్య, వైద్యరంగంపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. వైద్య రంగంలో సరికొత్త విప్లవాత్మక మార్పులను తీసుకువస్తూ పేదలందరికీ నాణ్యమైన సురక్షితమైన వైద్యాన్ని, వైద్య సేవలను అందించేందుకుగాను సరికొత్తగా రూ.25 లక్షల వరకు వివిధ వైద్య సేవలను అందించేందుకు డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు.కార్యక్రమంలో వార్డు నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబు పంపిణీ

విశాలాంధ్ర – కల్లూరు : కల్లూరు మండలములోని 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం నుండి సరఫరా చేయబడిన 170 ట్యాబులను బుధవారం స్థానిక మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో పంపిణీ చేశారు. విద్యార్థులకు ఆధునిక టెక్నాలజీతో విద్యను అందించడము కోసం ప్రభుత్వం అందించిన ఈ అవకాశాన్ని విద్యార్థులందరు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖాధికార్లు మండల అధికారులు శ్రీనివాస్‌యాదవ్, ట్యాబ్‌ను పంపిణీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నియంత నేతలకు రాజకీయ భవిష్యత్తు లేదు

విశాలాంధ్ర – కల్లూరు : దేశంలో రాష్ట్రంలో నియంతలు పాలిస్తున్నారని , వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్తూరు సత్యనారాయణ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో భద్రతలోపంపై ఉభయసభల్లో ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక 141 మంది ఎంపీలను సస్పెండ్ చేయడం, భారత చరిత్రలో నల్లటి రోజులని ఆయన విమర్శించారు. ఒకేరోజు ఇంత మందిని ఎంపీలను సస్పెండ్ చేయడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి అని, మోడీ 9 ఏళ్ల పాలనలో 25 సార్లు 94 మంది రాజ్యసభ సభ్యులు 179 మంది లోక్సభ సభ్యులను సస్పెన్షన్ వేయడం సిగ్గుచేటున్నారు. పార్లమెంట్ లో భద్రత లోపంపై కేంద్ర మంత్రి అమిత్ షా వివరణ ఇవ్వాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తే, చర్చలు జరపాల్సిన ప్రభుత్వం..ఎంపీలను సస్పెండ్ చేయడం ఏంటన్నారు. కేంద్రంలో బీజేపీ మినహా ఏ పార్టీ ఉండకూడదని భావిస్తున్నట్లుగా ఉందని ఇది వారి ఓటమికి దారి చూపినట్టే అవుతుందన్నారు. పార్లమెంటులో చొరబాటుదారుల ప్రవేశానికి సహకరించిన బిజెపి ఎంపీ మాత్రం నిర్దోషిగా ఉన్నారని ఆయనను ఇప్పటివరకు ఎందుకు ప్రశ్నించలేదని ఆయన ధ్వజ మెత్తారు. పక్క ప్రాంతంలో రైతులు కూలీలుగా మారి అవస్థలు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన జోష్యం అని చెప్పారు

బస్సు యాత్ర విజయవంతం చేయండి

విశాలాంధ్ర – గోనెగండ్ల: బస్సు యాత్ర జయప్రదం చేయాలని మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మన్సూర్, సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు టీ కే బందేనావాజ్ లు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు ఎమ్మిగనూరు పట్టణంలో బస్సు యాత్ర కార్యక్రమం ఉంటుంన్నారు. కార్యకర్తలు, నాయకులుపాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పోటీలకు సర్వం సిద్ధం-ఎంపీటీసీ

విశాలాంధ్ర -కౌతాళం రూరల్ : ఈనెల 26న నిర్వహించు ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు మైదానాన్ని సిద్ధం చేసినట్లు ఎంపీటీసీ లింగన్న గౌడ్ అన్నారు. బుధవారం నది జాగిలోని జిల్లా ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంపాపతితో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులను ప్రోత్సహించడం కోసం గ్రామాల వారీగా పోటీలను నిర్వహించడం జరిగిందని అన్నారు.మండల స్థాయిలో పోటీలు నిర్వహించి విజయం సాధించిన క్రీడాకారులను జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఈ మైదానంలో 26న జరుగు పోటీలలో నదిచాగి, మేళీగనూరు, కాత్రికి, కుంభలనూరు పాఠశాల విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. హాజరయ్యే అతిధులకు ,విద్యార్థులకు ,ఉపాధ్యాయులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.

కరువు ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల ఫీజులను రద్దు చేయాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర – కోడుమూరు : కరువు ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల ఫీజులను రద్దు చేయాలని, తక్షణమే ప్రత్యేక కరువు స్కాలర్ షిప్ ద్వారా రూ.15వేలు ఇవ్వాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి రంగస్వామి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రంగస్వామి మాట్లాడుతూ కర్నూలు జిల్లా దేశంలో నే అత్యంత వెనకబడిన జిల్లా,నిత్యం కరువుకాటకాలతో సతమతమవుతున్న ప్రాంతమని చెప్పారు.జిల్లాలోని

రైతులు కరువుకాటకాలతో అల్లాడుతూ, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల కుటుంబం నుంచే చాలా మంది విద్యార్థులు ఉన్నారన్నారు.ఈ ప్రాంతాల్లోని ప్రజలు ఉపాధి లభించక,ఇతర ప్రాంతాలకు వలసలు వెళున్నారని,వారితో పాటు వారి యొక్క పిల్లలను కూడా తీసుకెళ్తున్నారన్నారు. పిల్లలకు చదువుకోవాలని ఉన్నప్పటికీ,వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితులు బాగలేక, చదువును మధ్యలోనే వదిలేసి,బాలకార్మికులుగా చాలా మంది విద్యార్థులు మారారని అన్నారు.ఇలాంటి పరిస్థితులు ఏర్పడినప్పటికీ కూడా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు.కావున ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, ఈ జిల్లాలోని పరిస్థితిలో దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు అన్ని రకాల ఫీజులను రద్దుచేసి,ప్రతి విద్యార్థికి ప్రత్యేక కరువు స్కాలర్షిప్ ద్వారా 15 వేల రూపాయలను ఇవ్వాలని, ఈ ప్రాంతంలో సీజనల్ లేదా ప్రత్యేక వసతి గృహాలను ఏర్పాటు చేయడం ద్వారా ఇలాంటి పరిస్థితులను రూపుమాపేందుకు దోహద పడుతుందన్నారు.కరువు ప్రాంతాల్లో నివారణ చర్యలు చేపట్టేంతవరకు ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు వీరంజినేయులు, సుధాకర్ సూర్యప్రతాప్,సిద్దు తదితరులు పాల్గొన్నారు.